సీపీఐ మహాసభలు విజయవంతం చేయాలి - వార్త మెయిన్‌లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 07, జులై 2025 | 8 పేజీలు

పర్యవేక్షణ ప్రశ్నార్థకం..!

- ప్రభుత్వ వ్యవస్థలు అస్తవ్యస్తం
- ఉన్నతాధికారుల తనిఖీలు కరువు
- పెరుగుతున్న అవినీతి అక్రమాలు
- మండలాల్లో దశాబ్దాలుగా కన్నెత్తి చూడని వైనం
- కార్యాలయాల్లో రికార్డులు మాయం అవుతున్న వైనం
- స.హ చట్టానికి తూట్లు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రభుత్వాలు మారినా గ్రామీణ ప్రజల తలరాతలు మారడం లేదు. మండల స్థాయిలో కొన్ని ప్రభుత్వ వ్యవస్థలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. పర్యవేక్షణ ప్రశ్నార్థకం కా మారింది. జవాబుదారీతనం లోపించి సామాన్య ప్రజల హక్కులకు, స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న వైనం. ప్రజాభీష్టానికి తిలోదకాలిస్తూ అవినీతి, అక్రమార్జనే పరమావధిగా గ్రామీణ పాలన సాగుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా విమర్శలు పాలకులకు దిశానిర్దేశాలుగా పరిగణించాల్సిన ప్రజాప్రతినిధులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండల స్థాయిలోని ప్రభుత్వ శాఖల పనితీరు పై జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తిస్థాయి లో లోపించిందని పల్లె జనం విమర్శలు చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో కొన్ని మండల ప్రభుత్వ శాఖల అధికారుల పని తీరు అస్తవ్యస్తంగా మారిందని జవాబుదారీ తనం లోపించిందని విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు పారదర్శకంగా లబ్ధిదారులకు చేరవేయాల్సివుంటుంది. అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టె సంక్షేమాలు లబ్ధి కోసం సంబంధిత విది విధానాలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాల ద్వారా చెప్పాల్సివుంటుంది. అలాగే కార్యాలయ నిర్వహణ లో భాగంగా రికార్డులు సక్రమంగా భద్రపరచాల్సిన సంబంధిత అధికారులపై ఉంటుంది.కానీ మండల పరిధిలో కొన్ని చోట్ల రికార్డులు మాయం చేసిన సందర్భాలు కోకొల్లలు.రికార్డులను ఫోర్జరీ చేసిన సందర్భాలు లేకపోలేదు. ఉదాహరణకు వెదురుకుప్పం మండలంలో రెవెన్యూ శాఖలో వంద లాది ఫోర్జరీ పట్టాదారు పాసుపుస్తకాలు సృష్టించుకుమి ప్రభుత్వ ఫలాలు అన్నదాత సుఖీభవ, పి ఎం కిసాన్, బ్యాంకు రుణాలు పొందుతున్నారనేది జిల్లా స్థాయి అధికారుల దృష్టిలో ఉంది.ఏళ్ళ తరబడి గా రెవెన్యూ సమస్యలు పెరుగుతున్నాయి.రికార్డుల పూర్తిగా పరిశీలనలేకుండా ఒకరి భూమి ఇంకొక్కరికి పాసుపుస్తకాల ఇచ్చి అసలైన లబ్దిదారుడు ప్రశ్నిస్తే జిల్లా కోర్టు కు వెళ్లాలని ఉచిత సలహాలు ఇస్తున్న పరిస్థితి. కోర్టుల చుట్టూ తిరిగి రైతులు కుదేలవుతున్న దుస్థితి. అలాగే వెలుగు, వ్యవసాయ, మండల అభివృద్ధి కార్యాలయాల పరిధిలో జవాబుదారీతనం లోపించి రికార్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయని ప్రచారంలో ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యులు అందుబాటులో లేని సందర్భాలపై రోగులు పలుమార్లు గొడవలకు దిగిన పరిస్థితులు లేకపోలేదు. ప్రభుత్వ శాఖల పరిధి లోని వివరాలు సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్యులు సమాచారం అడిగినా నిబంధనలు ఉల్లంఘించి తప్పుడు సమాచారాలు ఇవ్వడం, ఒకవేళ అవినీతి అక్రమాలు భహిర్గతం అవుతాయని -2లో

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం పునరుద్ధరించాలి

కార్మిక హక్కులను కాపాడుకొందాం - సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం - తిరుపతిలో కార్మిక సంఘాల బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి తిరుపతి పురవీధుల గుండా ఏఐటియుసి సిఐటియు ఐ ఎఫ్ టి యు సంఘాలు సంయుక్తంగా జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీ ప్రారంభం సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఆర్.హరికృష్ణ సిఐటియు నగర కార్యదర్శి మాధవ్ ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌డి రవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మె లో కార్మిక సత్తా చాటాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాయి 1990 నుండి 21 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లను కార్మిక సంఘాలు నిర్వహించాయి జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక తన్ని 22వ సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మరియు ముఖ్యంగా 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని అందుకు తిరుపతి నుండే పోరాటలకు శ్రీకారం చుడతామని అందుకోసం ఉద్యోగ, కార్మికుల సమస్యలను గుర్తించి కోరికల పత్రం తయారు చేసి సమస్యల పరిష్కారం కు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పిలుపునిచ్చారు ఈ లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే 8 గంటల పని విధానం రద్దయి 10 నుండి 12 గంటలు పనిచేయవలసి వస్తుందని సంఘం పెట్టుకునే హక్కు ను కార్మిక వర్గం కోల్పోతారని సమ్మె చేసే హక్కును కార్మిక వర్గం వదులుకోవాల్సి వస్తుందని కార్మిక శాఖను నిర్వీర్యం చేసి బేరసారాలు ఆడుకునే హక్కును కార్మిక వర్గం వదులుకోవలసిన పరిస్థితిలు వస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు సార్వత్రిక సమ్మె... ఈ సమ్మెలో కార్మిక వర్గం సత్తా చాటాలని నగరం లో జరిగిన బైక్ ర్యాలీ ప్రారంభ సందర్భంగా నాయకులు పిలుపిచ్చారు.“ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేఖ విధానాలు నశించాలి - సార్వత్రిక సమ్మె జయప్రదం కావాలి అలాగే రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని సాహసం మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ క్యాబినెట్ చేపట్టిందని నరేంద్ర మోడీ మెప్పు కోసం పెట్టుబడి దారుల ను సంతోష పరచడంలో భాగంగా కూ టమి క్యాబినెట్ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలకు పైగా పని చేయాలి అని తీర్మానం చేయడం ఏమిటని.. అలాగే మహిళ కార్మికులతో వారి అనుమతితో సంబంధం లేకుండా రాత్రి షిఫ్టులలో పనిచేయాలని క్యాబినెట్ తీర్మానం చేయడం అంటే బ్రిటిష్ వారి కన్నా కార్మిక వర్గానికి ద్రోహం చేయడమేనని తెలుగు మహిళా కార్మికులను అవమాన పరచడమేనని అలాగే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లలో పనిచేస్తున్న -2లో

ఒక మాసంలోనే రెండుసార్లు తిరుమలలో గరుడ వాహన సేవ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలో జూలై మాసంలో గురు పౌర్ణమి, గరుడ పంచమి పర్వదినాలను పురస్కరించుకొని టీటీడీ రెండుసార్లు గరుడ వాహన సేవ నిర్వహించనుంది. జూలై 10న గురు పౌర్ణమి, జూలై 29న గరుడ పంచమి సందర్భంగా శ్రీ మలయప్ప స్వామివారు గరుడ వాహనంపై నాలుగు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు గరుడ వాహన సేవ జరగనుంది.

పర్యవేక్షణ ప్రశ్నార్ధకం

(మొదటి పేజీ తరువాయి) భావించి కార్యాలయంలో రికార్డులు అందుబాటులో లేవని బదులిస్తూ సామాన్యుల హక్కుల్ని, స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారు. ఇదంతా పర్యవేక్షణ కొరవడడమే అని ఆరోపిస్తున్నారు. వెదురుకుప్పం మండలం లో సుమారు దశాబ్దం కాలంగా జిల్లా ఉన్నత అధికారులు మండల కార్యాలయాల వైపు కన్నెత్తి చూడకపోవడం కొసమెరుపు కొన్ని శాఖల అధికారులు ఎప్పుడో ఒకప్పుడు పరిశీలన చేసినా ఫోటోలు ఫోజిచ్చి నాపని అయిపోయిందని వెళ్తున్న పరిస్థితి. విశేషం ఏమంటే మండల స్థాయిలో క్షేత్ర స్థాయి సిబ్బంది, ఉద్యోగాలకు కొందరు హాజరు దుమ్మా పై పలు మెమోలు జారీ చేసి జిల్లా అధికారులకు నివేదికలు ఇచ్చినా పట్టించుకోలేదని స్థానిక అధికారులు చెబుతున్నారు. మండల స్థాయిలో పనులు జరగక జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి అర్జీలు సమర్పిస్తే పూర్తిస్థాయిలో పరిష్కారం చూపడం లేదనే విమర్శలు ఉన్నాయి. అర్జీదారులకు తెలియకుండానే ఆన్లైన్‌లో పరిష్కరించినట్లు పొందుపరుస్తున్నారని పలువురు వాపోతున్నారు. అంటే కూటమి ప్రభుత్వ లక్ష్యాలు క్షేత్ర స్థాయిలో అమలుకావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. జిల్లా పాలనాధికారి స్పందించి మండలాల్లో ఆయా శాఖల జిల్లా అధికారుల పర్యవేక్షణ,రికార్డుల తనిఖీలు చేసి,కూటమి ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్న ప్రజారంజక పాలన అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పునరుద్ధరించాలి

(మొదటి పేజీ తరువాయి) లక్షలాదిమంది కార్మికులకు వర్తించేలా వెంటనే జీవోను విడుదల చేయాలని.. ఇప్పుడు సంక్షేమ పథకాలకు వీరికి వర్తించటం లేదని ఆ రకంగా అన్యాయం జరుగుతుందని కనీస వేతనం 26 వేలు ఇవ్వక సంక్షేమ పథకాలు అమలుపరచకుండా కార్మికులకు కూటమి ప్రభుత్వం తీవ్రమైన ద్రోహం చేస్తోందని.. ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని మహిళలకు ఉచిత బస్సు ఏమైందని మహిళలకు ఆసరా లేకుండా పోతుందని రాష్ట్రంలో కుర్చీ కోసం కొట్లాట అధికారం కోసం ఆరాటం తప్ప కార్మికులకు యువకులకు నిరుద్యోగులకు మహిళలకు ఓటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసింది ఏమీ లేదని అలాగే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్టం రక్షణకై అలాగే పంటలకు గిట్టుబాటు ధరలపై జరుగుతున్న జూలై 9వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతంతో మనమంతా ముందుండి కృషి చేయాలని అందులో భాగంగా నాయకులు కార్యకర్తలు కార్మిక వర్గాన్ని సమీకరించి 9వ తేదీన జరిగే ప్రదర్శనలు నిరసనలలో పెద్ద ఎత్తున పాల్గొనేలా చేయాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేవై రాజా జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎం శివ సిహెచ్ శివకుమార్ గోవింద్ స్వామి పురుషోత్తం రెడ్డి నగర ఆఫీస్ బేరర్స్ శీను బాలు వెంకటేష్ శెట్టిపల్లి రవి కిషోర్ పురుషోత్తం అల్లా బచ్చు ఇఎఫ్టియు నాయకులు పి.వెంకటరత్నం ఆర్ వెంకయ్య పి లోకేష్ పుట్టినరోజు రాణిజే.గంగాదేవి కుడుం విజయ్ లక్ష్మి కళ సిఐటియు అధ్యక్షులు సుబ్రహ్మణ్యం బుజ్జి శీను చిన్న తదితరులు పాల్గొన్నారు.

అలిపిరి నుండి తిరుమలకి వెళ్లే మార్గంలో అక్రమ ఫారెస్ట్ షాపులపై విచారణ చేపట్టండి

రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం సమర్పించిన ఆర్ఆర్ యాదవ్

విశాలాంధ్ర-రేణిగుంట: రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. విజయవాడ నుండి విమానాశ్రయం చేరుకున్న నారా లోకేష్ కు విమానాశ్రయంలో జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో తిరుపతి టిడిపి యువ నాయకుడు ఆర్.ఆర్ యాదవ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు. గత వైకాపా ప్రభుత్వంలో అలిపిరి నుండి తిరుమల వరకు మెట్లు మార్గం ద్వారా 150 షాపులు అక్రమంగా వెలిశాయని అందుకు ఫారెస్ట్ అధికారులు మద్దతు పలుకుతున్నారని వినతిపత్రం సమర్పించారు. అలిపిరి నుండి తిరుమల వెళ్లే మెట్లు మార్గం పై అక్రమంగా వెలిసిన షాపులపై విచారణ చేపట్టే ఫారెస్ట్ అధికారులపై కఠిన తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టా అధ్యక్షుడు మహబూబ్ బాషా, కన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలో తిరుమలయ్య పల్లి హై స్కూల్ ప్రాంగణంలో ఆదివారం తిరుపతికి చెందిన మాధురి రెమిడీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.మాధురి రెమిడీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ మాధురి గాంధీ ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. 55మంది రోగులను గుర్తించి మెరుగైన చికిత్సల నిమిత్తం రాయితీ వైద్యం అందించేందుకు ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా చికిత్స అందజేస్తామని తెలిపారు. వైద్య నిపుణుల పర్యవేక్షణలో దాదాపు 245 మందికి వైద్య శిబిరంలో వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మంజునాథ్, డాక్టర్ అభిషేకం, డాక్టర్ హరిదీప్, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముండ్లపూడిలో ఘనంగా మహాభారతం మహోత్సవాలు

-అమ్మవారికి సారె సమర్పణ చేసిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం ముండ్లపూడి గ్రామంలో మహాభారతం మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ ద్రౌపతీ సమేత ధర్మరాజుల ఆలయంలో జరిగే మహా భారతం మహోత్సవాలకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. 45వ వార్షిక మహా భారతం ఉత్సవాలను రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామం లోని పెద్దలు అందరూ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన దుర్యోధన వధ కార్యక్రమానికి సర్పంచ్ సురేష్‌రెడ్డి (సూరి) కుటుంబీకులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ప్రతి ఏటా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం నుంచి సారెను తీసుకువచ్చి సమర్పణ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఆయన కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ద్రౌపతీ అమ్మవారికి సారెను సమర్పించగా గ్రామపెద్దలు, ఉత్సవ కమిటీ పెద్దలు అందరూ సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణకై సర్పంచ్ సురేష్‌రెడ్డి ఒక లక్ష రూపాయలు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చేతులు మీదుగా అందించారు. కమిటీ పెద్దలకు ఒక లక్ష రూపాయలు అందించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని గ్రామస్తులు, పెద్దలు అభినందించారు. అంతకు ముందు అమ్మవారిని దర్శించుకున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఉత్సవాలు సజావుగా సాగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో విదుదల మాదవరెడ్డి, హేమాద్రిరెడ్డి, తిరుమలయ్య, కుప్పిరెడ్డి, వెంకటరమణ, వాసుదేవ రెడ్డిలు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆదివారం టిడిపి చేపట్టిన సుపరి పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండల అధ్యక్షులు చెంగల్ యాదవ్ రాజా, జనార్ధన్ రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు తీర్పునిచ్చారు. ఇందులో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఉచితంగా గ్యాస్, తల్లికి వందనం, గుంతల రోడ్లను పూడ్చడము, పెన్షన్ దారులకు ఒకటవ తేదీని నగదును ఇంటి వద్దనే చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన హామీలను కూడా త్వరలో అమలు చేయడం జరుగుతుందన్నారు ఎల్ఆర్ పేట, బిసి కాలనీ ని కాలనీ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి బీగాల రమేష్ అన్నమలై, గణేష్ రాజు, రామచంద్ర రాజు మునిరత్నం, హేమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

బాకరాపేట ఘాట్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం బాకరాపేట ఘాట్ లో గుర్తు తెలియని మగ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 35-40 సంవత్సరాల వయసు కలిగి తెల్లని టి షర్ట్, జీన్స్ ప్యాంటు ధరించి ఘాటు రహదారికి సుమారు 30 అడుగుల కింద లోయలో పడి ఉన్నాడు. మృతిని చుట్టూ మాత్రల డబ్బాలు కలిగి ఉన్నాయి. మృతుడి వివరాలు తెలియ రాలేదు. తను ఆత్మహత్య చేసుకున్నాడా లేక హత్య చేసే ఇక్కడ పడవేశారా అన్నది పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది. సి.ఐ సుబ్బరామిరెడ్డి, ఎస్ఐ అనిత తమ సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకుని పరిస్థితిని పరిశీలించి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవం.. అగ్నిగుండ మహోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనబంధంగా చెన్నై రోడ్డులో వెలసిన శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం అగ్నిగుండ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవానికి శ్రీకాళహస్తి వాసులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలివచ్చారు. సుమారు ఐదువేల మంది భక్తులు అగ్నిగుండం తొక్కి మొక్కులు తీర్చుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అగ్నిగుండ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు, పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

శ్రీకాళహస్తి పట్టణంలో ద్రౌపదీ సమేత ధర్మరాజ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో అగ్నిగుండ మహోత్సవం చాలా కీలకమైన ఘట్టం. ప్రతి యేటా ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. శుక్రవారం నిర్వహించిన అర్జున తపస్సుకు కూడా భక్తులు వేలాదిగా తరలి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే అగ్నిగుండ మహోత్సవానికి భక్తులు ఊహించిన దానికంటే ఎక్కువగా వచ్చారు. అగ్నిగుండ మహోత్సవంలో భాగంగా ధర్మరాజ స్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. రాహుకాలం ముగిసిన తరువాత సాయంత్రం 6గంటల పైన అగ్నిగుండం వద్ద శాంతి పూజలు చేశారు. అగ్నిగుండంలో పూల చెండ్లు వేశారు. మొదట ఆలయ పూజారి కలశం నెత్తిన ఉంచుకుని స్వామి అమ్మవార్లను తలచుకుంటూ అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఆ తరువాత కంకణం ధరించిన భక్తులు ఆయన్ను అనుసరించారు. కణకణ మండే నిప్పు కణికలపై వారు నడిచారు. సుమారు గంట పాటు భక్తులు అగ్నిగుండం తొక్కారు. ఈ ఏడాది సుమారు ఐదువేల మంది భక్తులు అగ్నిగుండం తొక్కి ఉంటారని అధికారులు అంచనా వేశారు. ఈ వేడుకల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్,ఈ వో టి.బాపిరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఉదయం పొంగళ్లు

ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. పొంగళ్లు పెట్టడానికి శ్రీకాళహస్తి వాసులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయం వద్ద క్యూలైన్లు సక్రమంగా ఏర్పాటు చేయక పోవడంతో భక్తులు కొంతమేర ఇబ్బందులు పడ్డారు.

ప్రత్యేక బందోబస్తు

ధర్మరాజస్వామి ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండ మహోత్సవం పురస్కరించుకుని పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి, రెండవ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

భక్తుల సేవలో ఎంజీఎం ఆస్పత్రి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ద్రౌపతీ సమేత ధర్మరాజ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం అగ్నిగుండ ప్రవేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరా లయ ఈవో బాపిరెడ్డి ఎంజీఎం ఆస్పత్రి డైరెక్టర గుడ్లూరు మయూర్‌ను ఆలయం వద్ద అంబులెన్స ఏర్పాటు చేయాలనికోరారు. స్పందించిన మయూర్ వెంటనే అంబులెన్సు, వైద్యసిబ్బందిని ఏర్పాటు చేసిన తన ఉదారతను చాటుకున్నారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంజీఎం ఆస్పత్రి ముందుంటుందని చెప్పారు.

ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్.. ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజక వర్గం తవనం పల్లిమండ లంలో రోడ్డు ప్రమాదం జరిగినది. చిత్తూరు నుండి మాధవరం వైపు ఆటో వెలుతుండగాగుర్తు తెలియని డాక్టర్ ఢీకొట్టింది ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా నుజ్జు నుజ్జు అయిపోయింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే 108 అంబులెన్స్ లో అరగొండ అపోలో హాస్పిటల్కు తరలించి చికిత్స అందించారు. ప్రమాదాన్నికి కారణమైన ట్రాక్టర్‌తో డ్రైవరు పరారయ్యాడు. పోలీసులు గాలింపు చేపట్టారు.

సంఘమిత్ర ఎంపికపై జాప్యం

- అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని రామభద్రపురం పంచాయతీలో సంఘమిత్ర ఎంపికపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మహిళా సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు నెలల క్రితం సంఘమిత్రను తొలగించినప్పటికీ, ఇప్పటివరకు కొత్త ఎంపిక జరగకపోవడంతో పలు గ్రూపుల లోన్లు నిలిచిపో యాయి. అర్హులైన అభ్యర్థులకే బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, నాయకుల ఆదేశాలకే అధికారులు కాచుకుని కూర్చో వడం వల్ల అభ్యర్థుల ఎంపిక ఆలస్యం అవుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలసత్వాన్ని వీడి, పంచాయతీలో అర్హులైన వారిని తక్షణమే ఎంపిక చేయాలని మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-రేణిగుంట: మండలంలోని వెదుళ్ళ చెరువు ఎస్టి కాలనీ నందు ఆదివారం సాయంత్రం పద్మ మహిళ మండలి ఆధ్వర్యంలో పేద విద్యార్థి విద్యార్థులకు ఆదివారం ఉచిత ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించారు. ముందుగా విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని నోట్ పుస్తకం, పెన్ను, పెన్సిల్, రబ్బరు, ప్యాడు అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మహిళా మండలి ప్రాజెక్టు ఆఫీసర్ జూలియన్ రాజు మాట్లాడుతూ... ప్రైవేటుగా ట్యూషన్ కు వెళ్లలేని పేద విద్యార్థులకు పద్మ మహిళా మండలి వారి సహకారంతో ఏర్పాటు చేశామని అన్నారు. పేద విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడంలో భాగంగా ఈ ట్యూషన్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇలాంటి ట్యూషన్లు ఉపయోగపడతాయని అన్నారు. ట్యూషన్ అధ్యాపకరాలు విద్యార్థులకు మంచిగా బోధించి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ మహిళ మండలి సూపర్వైజర్ శ్రీనివాసులు, టీచర్ అపర్ణ, అంగన్వాడీ టీచర్ గంగాదేవి, మాజీ వార్డ్ మెంబర్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజవర్గం ఐరాల మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ప్రజలు ఎనలేని ఆదరణ చూపుతున్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5వ రోజు ఎగువచవటపల్లెపంచాయతీ కొండేపల్లి తిరుమలయ్య గారి పల్లి పందుగుట్టూరు పంచాయతీలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ పర్యటించారు. సుపరిపాలల్లో తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌కి మండల నాయకులు గజమాలలో దృశ్యాలు సత్కరించారు. మహిళలు కర్పూర నీరజనాలు అందిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల యోగి క్షేమాలు తెలుసుకొని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎడాది కాలములో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు మరియు పూతలపట్టు నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల వివరిస్తూ వాటికి సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టారు. స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారులకు రాగానే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలపై బాధ్యతతో కూటమి ప్రభుత్వం ఉంది అనేందుకు సూపర్ పనుల్లో తొలి అడుగు కార్యక్రమం నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు బొమ్మన శ్రీధర్, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ బాబు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, కాణిపాకం మాజీ ఆలయ చైర్మన్ మని నాయుడు, మాజీ జెడ్పిటిసి లతా బాబు నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు మేదర్ల మిట్ట మోహన్ నాయుడు, హేమాద్రి నాయుడు, నరసింహులు, మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెంపుడు కుక్కల పట్ల జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేశారు. ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా పాడి రైతులకు పెంపుడు కుక్కల యజమానులకు జొనోటిక్ వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. అనంతరం 45 కుక్కలకు, 3 పిల్లులకు రేబిస్ వ్యాధి రాకుండా ఉచితంగా టీకాలు ను వేశారు. ఈ సందర్భంగా గూడూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయక సంచాలకులు సురేష్ మాట్లాడుతూ మూగ జీవులపట్లా ప్రతి ఒక్కరూ ప్రేమ కలిగి ఉండాలని పేర్కొన్నారు. పెంపుడు జంతువులు పెంచుకుంటున్న యజమానులు జంతువులు పట్ల పరిశుభ్రత పాటించాలని ఎప్పటికప్పుడు జంతువులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. వైద్యులు సూచించిన సూచనల మేరకు టీకాలు వేయించాలని తెలిపారు.

జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తడ: సిపిఐ సత జయంతి వేడుకలలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఆగస్టు నెల మూడు నాలుగు ఐదు తేదీలలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ దాని అనుబంధ సంఘం ఏఐటిసి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. తడ మండల పరిధిలోని రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పన్నం గాడు, రామాపురం, పెరియవట్టు, భీముని వారి పాలెం, కారూరు, పూడి, తడ కండ్రిగ గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తూ ఆటో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టు 3, 4, 5 తేదీలలో సూళ్లూరుపేటలో జరుగు మహాసభకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కే శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల తొమ్మిదో తేదీ జరుగు దేశవ్యాప్త కార్మిక కర్షక సార్వత్రిక సమ్మెకు మద్దతుగా యావన్మంది పాల్గొని కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షకులకు వ్యతిరేకం గా తీసుకొస్తున్న చట్టాలను రద్దు చేసే వరకు పోరాడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఒ.కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు టి.చెల్లయ్య, సిహెచ్ రజిని, ఎం.అరుణాచలం, ఏ.రమేష్, రమణయ్య, వెంకటేశ్వర్లు, ఏడు మలై తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ కంపలు.. మలుపుల వద్ద ప్రమాదాలు

ఆర్ అండ్ బి శాఖ పర్యవేక్షణ నిల్

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని సురేంద్ర నగరం క్రాస్ రోడ్డు నుంచి కృష్ణాపురం క్రాస్ రోడ్డు వరకు పండి కిలోమీటర్ల దూరం వరకు రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ కంపలు, పిచ్చి మొక్కలు రోడ్డుకు రోడ్డును ఆక్రమించుకోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వై రాధాకృష్ణ యాదవ్, వెంకట ముని, ఐ కృష్ణ యాదవ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్లలో గుంతలు ఉన్నచోట తారుపోసి పూర్తి వేస్తున్నారు. దీంతో రోడ్డు గుంతలు లేకుండా రోడ్డు బాగుండడంపై వారు హర్షం వ్యక్తపరిచారు. అయితే సింగల్ రోడ్డుకు ముళ్ళ కంప లు అడ్డంగా తరగడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు మలుపుల వద్ద ఆర్ అండ్ బి శాఖ అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. ప్రమాదాల నివారించాలంటే రోడ్లు భవనాల శాఖ అధికారులు రోడ్డును పరిశీలిస్తే విషయం తెలుస్తుందన్నారు. అప్పుడప్పుడు రోడ్లపై అధికారులు పర్యవేక్షణ చేస్తే పూర్తి వివరాలు తెలుస్తుందన్నారు. ఎక్కువగా రాత్రుల సమయంలో ఇలా ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని అన్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి శాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బారత స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. జగ్జీవన రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి, ఆంటోనీ, చందు, పురుషోత్తం, సారథి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి వారి ఆలయం వద్ద లేట్ వెంకట రమణమ్మ, తోట విజయ నాయుడు వారి జ్ఞాపకార్థం వారి కుమారులు తోట పుష్ప, వెంకటేష్ తిరుపతి వారి చే అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, ఉప కోశాధికారి సాయి రాయల్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

గూడూరులో ఏఐటీయూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-గూడూరు: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 9వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గూడూరు పట్టణంలో ఏ.ఐ.టి.యు.సి, ఐ.ఎఫ్.టి.యూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్, టవర్ క్లాక్ కూడలి, రాజ వీధి, గాంధీ బొమ్మ, ఆర్టీసీ వద్ద మీదుగా బైక్ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా బి.కె.ఎం.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్నప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ల కు దారాదత్తం చేస్తుందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని తెలిపారు. ఈనెల 9న జరిగే దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐ.ఎఫ్.టి. యు జిల్లా గౌరవ అధ్యక్షులు డి.పి.పోలయ్య మాట్లాడుతూ స్కీమ్ వర్కర్స్ నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్‌నీ రెగ్యులైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరస్తున్న కేంద్ర ప్రభుత్వ పై అందరం కలిసి పోరాటం చేయాలన్నారు.కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోదీ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. అనంతరం ఏ.ఐ.టి.యు.సి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్ మాట్లాడుతూ రైతాంగానికి కనీస మద్దతు ధరను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్, పంచాయతీ లలో పనిచేసే కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, ఏ.ఐ.టి.యూ.సి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, సునీల్, రిజ్వాన్, దీపు, యాకోబు, ఐ.ఎఫ్.టి.యూ జిల్లా నాయకులు చెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

బొల్లినేని సుభాషిణి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన క్లాస్ వన్ కాంట్రాక్టర్ బొల్లినేని శుభగిరి సతీమణి బొల్లినేని సుభాషిణి కర్మక్రియలకు ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరైనారు. ఎమ్మెల్యే పులివర్తి నాని బొల్లినేని సుభాషిణి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సుభాషిణి భర్త, పిల్లలను ఓదార్చి వారికి మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు తిరుపతి రూరల్ మండలం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, చంద్రగిరి మండలం అధ్యక్షుడు డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్ బాషా, శ్రీధర్ నాయుడు చంద్రగిరి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వై.జే.పి, టౌన్ క్లబ్ సేవా కార్యక్రమాలలో గోరంట్లభాగంగా పౌష్టిక ఆహారం, దుస్తులను అందచేశారు. ఈ కార్యక్రమానికి దాతగా ఆర్య వర్ధన్ పుట్టిన రోజు సందర్భంగా గోరంట్ల రాంబాబు, సుజిత వ్యవహరించారు. ఈ సందర్భంగా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.వి.రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైజేపీ క్లబ్ సెక్రటరీ మురళి కృష్ణ, ట్రెజరర్ గోపినాథ్ రెడ్డి, క్లబ్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ ప్రసాద్, మురళి నాయుడు, మనోజ్ కుమార్, స్వామి. మురళి రాజు, రాజేంద్ర, ప్రభాకర్, హరి కృష్ణ, మణి, ప్రభాకర్ రాజు, శివ, ప్రభావతి, వాణి, కావేరి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నియోజకవర్గ అభివృద్ధికి సహకరిం చాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కోరారు. తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం ఆయన విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను కలిసి ముక్కంటి దుశ్శాలువాతో సత్కరించి తీర్థప్ర సాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకువ చ్చారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఆదివారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఆయన గొప్పతనాన్ని కొని యాడారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, కొండేటి గోపాల్, మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, జీవీ అమర్నాథ్, పుణ్యం ఢిల్లీ కుమార్, లింగా బత్తిన గోపాల్, వాసు యాదవ్, తాని కొండ్ల భరత్ నాయుడు, యతీష్, గిరిధర్ సాయి, సురేష్, ధనుష్, మారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన వారికి గ్రాట్యుటీ చెల్లించాలి

విశాలాంధ్ర-పలమనేరు: గత సంవత్సరం అక్టోబర్ తరువాత రిటైరైనవారికి వెంటనే గ్రాట్యుటీ చెల్లించాలని పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎన్.సోమచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పెన్షనర్ ల సర్వీసు సెంటర్ కార్యాలయంలో సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... గతంలో ఎన్నడూ గ్రాట్యుటీ చెల్లింపులు నిలిపిన దాఖలు లేవన్నారు. కరోనా సమయంలో కూడా నిలుపుదల చేయలేదన్నారు. కమ్యుటేషన్ చెల్లింపులోనూ వివక్ష చూపుతున్నారన్నారు. అదేవిధంగా పి.ఆర్.సీ ఆలస్యం కావడం వలన రిటైర్ అవుతున్న ఉద్యోగులు ఆర్థిక ప్రయోజనాలు కోల్పోతున్నారన్నారు. కనుక వెంటనే పి.ఆర్.సి అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డి.ఎ.లలో కనీసం రెండయినా వెంటనే విడుదల చేయాలన్నారు. ఖజానా కార్యాలయాలలో పెన్షనర్ ల సమస్యలను వివక్ష లేకుండా పరిష్కరించాలన్నారు. అలాగే రాష్ట్రంలో 1998, 2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. వారికి 12 నెలలు జీతం, పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు పెంచా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే వారి సర్వీసును రెగ్యులరైజేషన్ చేయాలన్నారు.అంతేగాక ప్రతి సంవత్సరం బదిలీల పేరుతో పాఠశాలలు మారుస్తున్నారన్నారు. కనీసం మూడు సంవత్సరాలు ఒకే చోట పనిచేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పెన్షనర్ లు శ్రీనివాసులు, పరశు రాం, జగదీష్, ఉమాపతి, నాగభూషణం, రెడ్డి శ్రీనివాసులు, మోహన్, శేఖర్, ఎంటిఎస్ ఉపాధ్యాయులు ఏ.ఆర్.కుమార్, ప్రతాప్, రమేష్ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రాం అలుపెరగని కృషి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత సంఘా ల నాయకులు బాబు జగ్జీవన్ రాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పనపాకం ఎంపిటిసి మాజీ సభ్యులు బల్లిపాకుల గురవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెదేపా ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు విసురుపాటి శంకర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర్యసమరయోధులు బాబు జగజ్జీవన్ రాం అన్నారు. బాబు జగ్జీవన్‌రాం 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని చంద్రవ గ్రామంలో జన్మించారన్నారు. చిన్నతనం నుంచే కుల వ్యవస్థ నుంచి వచ్చిన వివక్షను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ, ఆయన బనారస్ హిందూ యూనివర్సిటీ లో చదువుకున్నారు. అనంతరం కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి బియస్సి పట్టా పొంది దళిత హక్కుల కోసం పోరాటం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ బాలసుబ్రమణ్యం టిడిపి మండల కోశాధికారి మఠంపల్లి హరి, మండే రావు, వెంకటరామయ్య, బి. కిషోర్, వామనమూర్తి, వెంకటరమణ, పి.సుబ్రహ్మణ్యం, ఎల్లప్ప, రామ్మూర్తి పాల్గొన్నారు.

వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ కొరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరికి అభినందనలు తెలిపారు. డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వాకర్స్ అందరికీ ఆరోగ్యం కొరకు తగిన జాగ్రత్తలు తెలియజేసినందుకు డాక్టర్లందరిని అభినందిస్తున్నాను అని చెప్పారు. అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేస్తూ మందులు కూడా ఇవ్వడం అభినందనీయమని తెలిపారు . స్టేడియం అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని ఇంకా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారా గోపాల్, డాక్టర్ కీర్తి, డాక్టర్ త్రివిక్రమ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగరాజు, వేగూరు రాజేంద్రప్రసాద్, వసంత్, శర్మ, విజయ్, కాలేషా, సురేష్, వేమా వెంకటేశ్వర్లు, కె.వి .హాస్పిటల్ వైద్య సిబ్బంది, వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో నగరపాలక సంస్థ కమిషనర్



విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారపురెడ్డి మౌర్య ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ ఏఈఓస్ఫో రాధాకృష్ణ మూర్తి, సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

యస్వీయూ జాబ్ మేళాలో 24 మంది ఎంపిక

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని స్టూడెంట్స్ వెల్ఫేర్ - కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఎం.ఆర్.ఎఫ్.సంస్థ ఉద్యోగ మేళా నిర్వహించింది. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, డైరెక్టర్ ఆచార్య మురళీధర్, డాక్టర్ పత్తిపాటి వివేక్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యస్వీయూలో నిర్వహిం చినజాబ్ మేళాలో 53 మంది నిరుద్యోగ అభ్యాయిలు పాల్గొన్నారు. కాగా 24 మందిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేశారు. వీరికి త్వరలో నియామక పత్రాలు అందజేస్తారని విశ్వవిద్యాలయ అధికారులు అన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తిరుపతి: ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూలై 7వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

తెలుగు భాష సంస్కృతుల రక్షణను ఉద్యమంలా కొనసాగాలి

విశాలాంధ్ర- పలమనేరు : తెలుగు భాష సంస్కృతుల రక్షణను ఉద్యమంలా కొనసాగించినప్పుడే భాషను కాపాడు కోగలుగుతామని ప్రముఖ శతావధాని కళారత్న ఆముదాల మురళి పేర్కొన్నారు ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరం మూడవ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆముదాల మురళి మాట్లాడుతూ... తెలుగుభాష రక్షణకు తులసినాథంనాయుడు దంపతులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు మరో ముఖ్య అతిథి బెంగళూరు నుండి విచ్చేసిన ప్రముఖ శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పతాన్ని కలిగించడానికి మాతృభాష మంచి సాధనమన్నారు కడప నుండి విచ్చేసిన జానమద్ది సాహితీ పీఠం నిర్వాహకులు విజయభాస్కర్ మాట్లాడుతూ ...కళామందిరంలో గ్రంధాలయాన్ని కూడా ఏర్పాటుచేసి పుస్తకాలను చదివించే పని కూడా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి చేయాలని కోరారు. సంస్థ అధ్యక్షులు పి తులసీనాథం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు పెంపొందించడానికి పద్యాలు బాగా ఉపయోగపడతాయన్నారు 100 ఒక పైగా పద్యాలు చెప్పిన 50 మంది విద్యార్థులకు బహుమతులు అందించడంతోపాటు డాక్టర్ చింతకుంట శివారెడ్డి (కడప), ఏనుగు అంకమ నాయుడు మల్లారపు నాగార్జున టెంకాయల దామోదరం డాక్టర్ మాధవి నడ్డి నారాయణ(తిరుపతి), ప్రకాష్ రెడ్డి (బెంగుళూరు)సాంబయ్య విజయలక్ష్మి రమ్య(పలమనేరు), హేమాద్రిసుధాకర్ (ఎస్ఆర్ పురం) శాంతా భాస్కర్(చిత్తూరు) డాక్టర్ ఆళ్ల నాగేశ్వరరావు (తెనాలి) కు వార్షికోత్సవ పురస్కారాలు అందించారు డాక్టర్ మౌని రచించిన బెండ ధ్రువాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ధనుంజయ, పైనేని మురళి, ప్రసాద్, దిలీప్, భారతి, జమున, నర్సింహులు, పలమనేరు బాలాజీ, విజేంద్ర నాయుడు, వేదవతి, దామోదర్ నాయుడు, మాధవరెడ్డి శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబుకు మించిన వారే లేదు

మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర-పాలసముద్రం : వెన్నుపోటు పొడవడంలో చంద్ర బాబుకు మించిన వారు లేదని పిల్లనిచ్చిన సొంత మామను వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబుదని ఇప్పుడు ఈ రాష్ట్ర ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడి చారని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. ఆయన ఆదివారం నాడు పాలసముద్రం లో మండల పార్టీ అధ్యక్షుడు తులసి యాదవ్ జడ్పిటిసి అన్ బలగం ఆధ్వర్యంలో జరిగిన చంద్రబాబు మోసాలను గుర్తు చేస్తూ ఇంటింటికి వంచన రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు తోపాటు పలు హామీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని వారు చేసిన మోసాన్ని గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేసే కార్యక్రమం చేపడుతామని ప్రజలు కూడా వీరి చేసిన మోసాన్ని రీకాలింగ్ క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చునని అన్నారు తర్వాత నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నారని చంద్రబాబు లాగా ప్రజలను జగనన్న మోసం చెయ్యలేదని రాబోయే ఎన్నికల్లో జగనన్న సీఎం అవ్వడం ఖాయమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శేఖర్ రాజు కేశవరెడ్డి గాలి మహేష్ నాయుడు అయ్యప్ప పోలయ్య సుందరరాజు షణ్ముఖ రెడ్డి మాది మది వనన్ వరదరాజులు ఆనందం వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆశ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-పుత్తూరు: ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ తిరుపతి జిల్లా కౌన్సిల్ సమావేశం పుత్తూరు అంబేద్కర్ భవన్లో జిల్లా అధ్యక్షురాలు కే హేమావతి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్మికులను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి 26 వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలని రికార్డులను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని ఏఎన్ఎం ప్రమోషన్స్ లో ఆశలకు వెయిటేజీ కల్పించాలన్నారు. జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్ లందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలి అని సమావేశం తీర్మానించింది. రాష్ట్ర మూడవ మహాసభలు కడప పట్టణంలో ఆగస్టు 30. 31వ తేదీల్లో జరుగునున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే హేమావతి ఏ చాముండేశ్వరి జిల్లా నాయకులు వాణి ప్రసన్న ధనలక్ష్మి మారెమ్మ పెంచలమ్మ స్వర్ణ వెంకట రమణమ్మ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే సుపరిపాలన : బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కూటమితోనే సుపరిపాలన సాధ్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజైన ఆదివారం ఆయన శ్రీకాళహస్తి మండలం జగ్గరాజుపల్లెలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులు గురించి వివరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని సుధీర్ రెడ్డి చెప్పారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. క్షేత్ర స్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే అదికారులతో చర్చించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చెలికం పాపిరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాపాడుకొందాం - సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-పుత్తూరు : లేబర్ కో డ్ ల ను రద్దు చేయాలి 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి కార్మిక వర్గ సత్తాను చాటుదాం స్కీం వర్కర్లకు కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి పుత్తూరు అంబేద్కర్ భవన్. లో ఏఐటీయూసీ పుత్తూరు ప్రాంత కార్యకర్తల సమావేశం అంబేద్కర్ భవన్ లో హేమావతి అధ్యక్షతన. జరిగింది జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని అందుకు అనుసరించాల్సిన వ్యూహం కోసం ఏఐటీయూసీ నగిరి నియోజక వర్గ%శీ% పుత్తూరు లో ఎఐటియుసి డివిజన్ సమితి సమావేశం అంబేద్కర్ భవన్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మె లో కార్మిక సత్తా చాటాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాయి 1990 నుండి 21 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లను కార్మిక సంఘాలు నిర్వహించాయి జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె 22వ సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మరియు ముఖ్యంగా 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ.చట్టం.తిరిగి.పునరుద్ధరిస్తామని కూటమి నేతలు ఇచ్చిన వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా హామీలు అమలు చేసే చిత్తశుద్ధి కూటమి ప్రభుత్వానికి లేదు అని ఆయన అన్నారు.భవన నిర్మాణ కార్మికులు నిత్యం అనేక ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న వారి గురించి పట్టించుకోవడంలేదని అందుకోసం భవన నిర్మాణ కార్మికులను సమీకరించి.భవన నిర్మాణ కార్మికుల సమస్యలను గుర్తించి కోరికల పత్రం తయారు చేసి డి సి ఎల్ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అందుకు భవన నిర్మాణ కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే 8 గంటల పని విధానం రద్దయి 10 నుండి 12 గంటలు పనిచేయవలసి వస్తుందని సంఘం పెట్టుకునే హక్కు ను కార్మిక వర్గం కోల్పో తారని సమ్మె చేసే హక్కును కార్మిక వర్గం వదులుకోవాల్సి వస్తుందని కార్మిక శాఖను నిర్వీర్యం చేసి బేరసారాలు ఆడుకునే హక్కును కార్మిక వర్గం వదులుకోవలసిన పరిస్థితిలు వస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు అలాగే రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని సాహసం మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ క్యాబినెట్ చేపట్టిందని నరేంద్ర మోడీ మెప్పు కోసం పెట్టుబడిదారుల ను సంతోష పరచడంలో భాగంగా కూటమి క్యాబినెట్ 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలకు పైగా పని చేయాలి అని తీర్మానం చేయడం ఏమిటని.అలాగే మహిళ కార్మికులతో వారి అనుమతితో సంబంధం లేకుండా రాత్రి షిఫ్టులలో పనిచేయాలని క్యాబినెట్ తీర్మానం చేయడం అంటే బ్రిటిష్ వారి కన్నా కార్మిక వర్గానికి ద్రోహం చేయడమేనని తెలుగు మహిళా కార్మికులను అవమాన పరచడమేనని అలాగే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లలో పనిచేస్తున్న లక్షలాదిమంది కార్మికులకు వర్తించేలా వెంటనే జీవోను విడుదల చేయాలని.. ఇప్పుడు సంక్షేమ పథకాలకు వీరికి వర్తించటం లేదని ఆ రకంగా అన్యాయం జరుగుతుందని కనీస వేతనం 26 వేలు ఇవ్వక సంక్షేమ పథకాలు అమలుపరచకుండా కార్మికులకు కూటమి ప్రభుత్వం తీవ్రమైన ద్రోహం చేస్తోందని ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని మహిళలకు ఉచిత బస్సు ఏమైందని మహిళలకు ఆసరా లేకుండా పోతుందని రాష్ట్రంలో కుర్చీ కోసం కొట్లాట అధికారం కోసం ఆరాటం తప్ప కార్మికులకు యువకులకు నిరుద్యోగులకు మహిళలకు ఓటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసింది ఏమీ లేదని అలాగే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్టం రక్షణకై అలాగే పంటలకు గిట్టుబాటు ధరలపై జరుగుతున్న జూలై 9 వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతంతో ఏఐటియుసి నాయకులు మనం ముందుం డాలని విస్తృత ప్రచారానికి కృషి చేయాలని అందులో భాగంగా మనం ముందుండాలని ఉండాలని అందుకోసం ఏఐటీయూసీ కార్యకర్తలు కార్మిక వర్గాన్ని సమీకరించి 9వ తేదీన జరిగే ప్రదర్శనలు నిరసనలలో పెద్ద ఎత్తున పాల్గొనేలా చేయాలి అని వారు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో పుత్తూరు డివిజన్ నాయకులు మహేష్ గోపి హేమావతి చాముండేశ్వరి శ్రీనివాసులు మారెమ్మ ధనలక్ష్మి ఎం.ఆర్ పల్లి శ్రీనివాసులు కృష్ణారెడ్డి మణి రమణ సెల్వరాజ ఆచారి అభి రవి తదితరులు పాల్గొన్నారు.

మున్సినిఫల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర- పుత్తూరు :నగరి మున్సిపల్ కార్మికుల విస్తృత స్థాయి సమావేశం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆ యూనియన్ కార్యదర్శి మురళి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో కార్మికుల హక్కులను కాపాడటానికి కనీస వేతనాలు అమలు బయలు చేయడానికి ఉద్యోగ భద్రత కల్పించడానికి అనేక డిమాండ్లతో నేల 9వ తారీఖున జరుగు సమ్మెలో అందరూ పాల్గొనాలని జయప్రదం చేయాలనిపించారు.మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం ఉన్నారని ఇప్పటికి పిఎఫ్ పెండింగ్లో ఉందని డబ్బులు కట్టాలని అనేకసార్లు అధికారులు దృష్టికి తెచ్చిన ఇంతవరకు సమస్య పరి ష్కారం కాలేదు పూర్తిస్థాయిలో ఈఎస్ఐ కార్డులు కూడా ఇవ్వలేదు సుమారు పది మంది కార్మికుల పైన చనిపోవడం జరిగింది. నగరి మున్సిపాలి టీలో జనాభా పెరుగుదల అనుగుణంగా జనాభా ప్రాతిపదికన కార్మిక సంఖ్యను కూడా పెంచి ,పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి నాయకులు నాగరాజు సతీష్ చినురాసు దశరథ సుబ్రహ్మణ్యం వెంకటమ్మ ఎల్లమ్మ పార్వతి రాజేంద్ర ఎఐటియుసి నాయకులు శేఖర్,యేసయ్య, సుబ్రహ్మణ్యం, యువజన సంఘం నాయకులు ముత్తు వేణుగోపాల్ కుమారేశన్ సురేష్ రాజ్ కోటి రాజేంద్ర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని కటక రాజ వీధిలో ఉన్న శ్రీ పాండురంగ విఠలనాద స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గూడూరు పట్టణంలోని శ్రీ పాండురంగ విఠలనాద స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రుక్మాబాయి సమేత పాండురంగ స్వామి వారికి విశేష అలంకరణ ఏర్పాటు చేసి రథంలో నిలిపి మంగళ వాయిద్యాలతో పట్టణ పురవీధుల రథోత్సవం వైభవంగా సాగింది కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది భక్తులు రథోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు .

వైభవంగా అగ్నిగుండ ప్రవేశం -కిటకిట లాడిన భక్తులు

విశాలాంధ్ర- కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపది సమేత ధర్మరాజులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం అగ్నిగుండం ప్రవేశంతో వైభవంగా ముగింసింది. ఉధయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు కర్పూర హారతులు పట్టారు. అదేవిధంగా మహిళలు అమ్మవారికి పొంగళ్ళు వండి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం కంకణాలు ధరించిన భక్తులు కుమారగిరి సమీపంలో ఉన్న స్కంధపుష్కరిణిలో స్నాన మాచరించి అగ్నిగుండం వద్దకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి ఆర్చకులు అగ్గితో కూడిన వడిఖాల కట్టి అమ్మవారు విగ్రహం అగ్నిగుండంలో ప్రవేశించగా భక్తులు కూడా ఆమెతోపాటే అగ్ని గుండంలో దిగారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు చుట్టుప్రక్కల గ్రామస్తులు, తమినాడు. కర్ణాటక రాష్ట్రల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ఆవరణంలో కిటకిట లాడింది. అగ్నిగుండ ప్రవేశానికి బలిజ కులస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రవియాదవ్. ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు. ఉపాధ్యాక్షుడు కట్లరవిరెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, ఉప కోశాధికారి సాయిరాయల్, అర్చకులు సుమని యాదవ్, బాబు ఆచారి, కుమారాచారి పలువురు భక్తులు పాల్గొన్నారు.

జనసేన నాయకులచే భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ధర్మరాజస్వామి ఆలయ అగ్నిగుండం మహోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయం వద్ద జనసేన ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేయడం సంతోషమంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, నాయకులు పగడాల ప్రతాప్, ఈర్ల చిరంజీవి, పేట చంద్ర, సూరిబాబు, పర్వతాల హరికృష్ణ, మహేష్, గంధం శీను, లక్ష్మణ్, మణి, సురేష్, చందు, రాజా, నవీన్, చంద్రశేఖర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

జగజ్జీవన్ రావ్‌కు నివాళులర్పిచిన సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి

విశాలాంధ్ర-తిరుపతి: సంఘ సంస్కర్త, రాజకీయ పరిపాలన దక్షత కలిగి రాజ్యాంగం కల్పించిన దళిత, ఆదివాసీ, బలహీన వర్గాల హక్కుల్ని అమలు చేయించడంలో మహోన్నతంగా కృషిచేసిన దళిత బాంధవుడు బాబు జగజ్జనరావు ముప్పై తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా తిరుపతి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విక్రమ్ కుమార్ రెడ్డి, కేశవాయనగుంట జగజీవన్ రామ్ పార్కు నందు ప్రతిష్టించిన విగ్రహానికి ఆదివారం ఉదయం 10 గంటలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఉప సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్యాం సుందర్ రావు, సత్తి వేడు ఉప సంక్షేమ శాఖ అధికారి శేఖర్ బాబు, వార్డెన్స్ చందన ప్రసూన మంజుల శశికళ, బాబు రెడ్డి మరియు హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

తిరుమలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :తిరుమల పోలీస్, టిటిడి విజిలెన్స్, గవర్నమెంట్ ఫారెస్ట్ బాంబ్ డిస్పోసల్ టీం, ఫైర్ డిపార్ట్మెంట్ మరియు రెవిన్యూ డిపార్ట్మెంట్ తో కలిసి కార్డెన్ అండ్ సర్చ్ లో భాగంగా తిరుమలలోని పాప వినాశనం దగ్గర 148 అంగళ్లు తనిఖీ చేయగా 40 మంది అనధికారకంగా లైసెన్స్ లేకుండా అంగళ్లు పెట్టుకుని ఉన్నారు. లైసెన్స్ లేని షాపుల గురించి టీటీడీ మరియు ఫారెస్ట్ అధికారులకు తెలియజేసి శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ చేశారు. టీటీడీ విజిలెన్స్, టిటిడి అండ్ గవర్నమెంట్ ఫారెస్ట్ స్టాఫ్, బాంబ్ డిస్పోజల్ టీం, ఫైర్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి పలు అనుమతి లేని దుకాణాలను గుర్తించారు.ఈ కార్యక్రమంలో తిరుమల అడిషనల్ ఎస్పీ ఐ.రామకృష్ణ . సి ఐ రాముడు, పోలీస్ సిబ్బంది, మరియు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి ఎమ్మెల్యే

ఫందిగుట్టూరు గ్రామ మహిళలతో ముచ్చటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే మురళి మోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా పందికొట్కూరు గ్రామాన్ని సందర్శిం చిన ఎమ్మెల్యే మురళీమోహన్ గ్రామ మహిళలతో సరదాగా ముచ్చటించారు మహిళల సమస్యలు స్వయంగా విన్న ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పించారు ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళా లందరూ వాటికి గురించి తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు పథకాలు నిజంగా లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని చెక్ చేస్తూ మహిళల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆర్థిక స్వలంబన కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలపై ఆయన స్పష్టత ఇచ్చారు. వారి సందేహాలను తొలగిస్తూ మరింత సమాచారం కోసం సంబంధిత అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు బొమ్మన శ్రీధర్, ఐరాల మండల అధ్యక్షులు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ బాబు, ఐరాలజెడ్పిటిసి సుచిత్ర నాయుడు, మాజీ జడ్పిటిసి లతా బాబు నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు హేమాధర్ నాయుడు, మరియు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రేపు మెగా రక్తదాన శిబిరం : హేమంత్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: ఈ నెల 8వ తేదీ దివంగత మహానేత, స్వర్గీయ డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు వైయస్ఆర్ యువజన విభాగం ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరులో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి జీడి నెల్లూరు ఇంచార్జ్ కృపాలక్ష్మి హాజరు అవుతార న్నారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల యువజన విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొని, విజయవంతం చేయాల్సిందిగా తెలిపారు.

మానవాళి, జంతువుల ఆరోగ్యకరమైన జీవనం కోసమే

యాంటీ రేబిస్ టీకాలు

విశాలాంధ్ర- సత్యవేడు: మానవాళి, జంతువుల ఆరోగ్యకరమైన జీవనం కోసమే యాంటీ రాబిస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు సత్యవేడు మండలం ఇరుగుళం పశు వైద్యాధికారి డాక్టర్ దయాకర్ చెప్పారు.ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరిం చుకొని ఆదివారం సత్యవేడు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆస్పత్రి ప్రాంగణంలో పలు పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ పశుపక్షాదులతో మానవాళికి ఆది నుంచి సంబంధం ఉందన్నారు. అయితే జంతువుల నుంచి కొన్ని వ్యాధులు సంక్రమించ డానికి అవకాశాలు ఉందన్నారు. ఈ క్రమంలో కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడానికి 500 డోసులు అందుబాటులో ఉంద డాక్టర్ దయాకర్ 13 పెంపుడు కుక్క లకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది సుందరం,విల్ బిరాజు పాల్గొన్నారు.

డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు

దేశానికి స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-గూడూరు: డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశ యాలు భారతీయ ప్రజలకు స్ఫూర్తి దాయకమని గూడూరు అర్బన్ మండలం బిజెపి అధ్యక్షులు కే దయాకర్ పేర్కొన్నారు. ఆది వారం గూడూరు పట్టణ బిజెపి కార్యాలయం నందు గూడూరు అర్బన్ మండలం బిజెపి అధ్యక్షులు అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వ ర్యంలో ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం గూడూరు అర్బన్ మండల పార్టీ బిజెపి అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు దేశ ప్రజలకు ఆదర్శమని ఆయన సేవలను భారతీయులకు స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్ర మంలో బాల కృష్ణం నాయుడు,గుంజి శ్రీనివాస్ రావు, సురేష్ బాబు, కో కన్వీనర్ నరేంద్ర, గుమ్మడి శ్రీనివాస్, సిహెచ్ శివ, జి సాయి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర- చౌడేపల్లి : చిత్తూరు జిల్లా,బంగారుపాళ్యం మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి అని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల తొమ్మిదిన వస్తున్న విషయం తెలిసిందే ,ఐతే సదరు గిట్టుబాటు ధర కల్పించాలనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌడేపల్లి మండలం లో గల వైకాపా నేతలు ఆదివారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక జడ్ పి టి సి నడింపల్లి దామోదర్ రాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ నుంచి కార్యకర్తలు విధిగా హాజరుకావాలని ,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండలాధ్యక్షులు నాగభూషణం రెడ్డి,మాజీ యంపి.పి.రుక్మిణమ్మ, సర్పంచులు కృష్ణారెడ్డి,ఓబుల్ రెడ్డి,జాకీర్,వైస్ యం.పి.పి సుధాకర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ రవిచంద్ర రెడ్డి,మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ,జంగాలపల్లి వెంకటరమణ,ఓదులపేట సురేంద్ర రెడ్డి, సుబ్రమణ్యం,శంకర్ రెడ్డి,బోయకొండ గంగిరెడ్డి,హరినాథ్,రెడ్డెప్ప రెడ్డి,పరికిదొన బాబు,చాలాకాలం ముదిరాజ, రమణారెడ్డి, రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన బోయకొండ

భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈవో

విశాలాంధ్ర- చౌడేపల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయ కొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రప్రదేశ్ అటు కర్ణాటక,తమిళనాడు లనుండి భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరిం చారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు. అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణం లో జేబుదొంగలున్నారని,తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన తెలియజేశారు.

కూటమి పాలనపై ప్రజల్లో సంతోషం

-ప్రజా మద్దతుతో మెరుగైన పాలన - ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర-గంగవరం: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని అప్పులపాలైన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదన్న నమ్మకం వారిలో నెలకొందని శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. మండలం మామడుగు పంచాయతీ కేంద్రంలో ఆదివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన ఆయన ఏడాది పాలనలో అందించిన తల్లికి వందనం, గ్యాస్, పింఛన్ల పెంపు తదితర పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు అర్హులకు సక్రమంగా చేరుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను ఆయన పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఏడాది పాలన పట్ల జనమోదం లభించిందన్నారు. ప్రజల మద్దతు కూడగట్టుకొని రానున్న నాలుగేళ్ళలో మరింత మెరుగైన పాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన వినతులను వెంటనే పరిష్కరించి సమస్యల పరిష్కార నివేదికను తన దృష్టికి రెండు రోజుల్లో తెలియజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కేంద్రంలో, రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉన్నందువల్ల అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయన్నారు. దీంతో ప్రతి ఇంట్లోనూ ఎదో ఒక ప్రభుత్వ పథకం అందుతుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత పాలనలో నీరుగారిన అన్ని వ్యవస్థలను అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చొరవతో కూటమినేతల సహకారంతో గాడిన పెడుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన తమ అభిమాన నేతలకు మండల నాయకులతోపాటు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ నాయుడు,రామ్మోహన్, సుబ్బా రెడ్డి, హరిబాబు, రామక్రిష్ణ, మురళీ పాల్గొన్నారు.

కార్మికులకు పనికి తగ్గ వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర-తడ: పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం పనికి తగ్గ వేతనం చెల్లించాలని సూళ్లూరుపేట నియోజకవర్గ సిఐటియు కార్యదర్శి లక్ష్మయ్య కోరారు. తడ మండల పరిధిలోని మాంబట్టు సెజ్ లో నున్న ఇన్ ఫిల్ సాక్స్ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందజేయవలసి వుండగా ఆ పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు తక్కువ జీతాలు అందిస్తున్నారని అది కూడా సక్రమంగా ఇవ్వడం లేదని కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని , గత మూడు నెలలుగా కార్మికుల నుండి వసూలు చేసిన పిఎఫ్ డబ్బులను కూడా జామచేయలేదని, మే నెలలో ఇవ్వవలసిన జీతాన్ని కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని కార్మికులు సిఐటియు దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ పరిశ్రమ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే ఎంపీ లకు కూడా తెలియజేయడం జరిగిందనీ తెలిపారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని పిఎఫ్ ను సక్రమంగా జమ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో తీర్మానం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సామ్యూల్ లక్ష్మయ్య సాంబశివయ్య సుధాకర్ ముని రాజా తదితరులు పాల్గొన్నారు.

కొన్నెంబట్టు సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా కొన్నెంబట్టు గ్రామంలో సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఆర్గనైజర్ తేరే సూర్య - మల్చి క్రాంతి ఆధ్వర్యంలో దాదాపుగా మూడు నెలలు పాటు 40 టీంలు పాల్గొని ఈ రోజున ఫైనల్ మ్యాచ్ జరపడం జరిగింది ఈ ఫైనల్ మ్యాచ్ కొన్నెంబట్టు క్రికెట్ టీం వర్సెస్ సురేష్ లెవెల్స్ క్రికెట్ టీం పాల్గొనడం జరిగింది. దీనిలో కొన్నెంబట్టు క్రికెట్ టీం విన్నర్స్ గా సురేష్ లెవెల్స్ రన్నర్స్ గా నిలబడడం జరిగింది. ఈ కార్యక్రమానికి మొదటి బహుమతి స్పాన్సర్ శంకు సురేష్ పై కార్యక్రమంలో పాల్గొని బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొన్నెంబట్టు గ్రామం యూత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇస్లామిక్ ఉగ్రవాదుల మూలాలపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - పుంగనూరు : బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా నాయకులు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం రాయచోటిలో ఇటీవల అరెస్టు అయిన ఇస్లామిక్ ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధికి మరియు మహమ్మద్ అలీ యొక్క మూలాల పై జిల్లా పోలీసు యంత్రాంగం దృష్టి సారించాలని. అరెస్టు కాబడిన ఇస్లామిక్ ఉగ్రవాదులు మరింత మంది స్లీపర్ సెల్స్ ఇస్లామిక్ ఉగ్రవాదులను తయారు చేసి ఉంటారని వీరి మూలాల పై పరిశోధన చేయాలని డిమాండ్ చేస్తున్నాము.మత విద్వేషాలు నూరిపోసి సంఘవిద్రోహులుగా మార్చిఉండవచ్చునని బిజెపి అనుమా నిస్తోంది. భారత దేశాని అస్థిరపరిచే వ్యూహంలో భాగమే ఈ స్లీపర్ సెల్స్ ఉద్దేశమని, దొరికిన ఇస్లామిక్ తీవ్రవాదులు ఆషామాషీ వ్యక్తులు కాదు అని వీరి గత చరిత్ర బట్టి తెలుస్తున్నది. సాధారణ వ్యక్తులుగా మసులుకుంటూ తమ కార్యాచరణను నిరాటంకంగా కొనసాగిస్తున్న వీరికి స్థానికంగా సహాయ సహకారాలు లేకుండా 30సంవత్సరాలుగా వీరి కార్య కలాపాలు నిర్వహించుకోవడం అసాధ్యమని సందేహించాల్సి వస్తున్నది అని అన్నారు ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు బి నరసింహులు అకారణంగా గతం లో జిల్లాలో హిం దూ సంస్థల కార్యకర్తల పై లాఠీ ఛార్జీ చేసే ఉత్సాహం ప్రదర్శించిన జిల్లా పోలీసులు, జిల్లాపోలీసు అధికా రులు. జిల్లాలో ఇస్లామిక్ తీవ్ర వాదం పై కూడా అదేరీతిన చర్యలు తీసుకుంటే ప్రజలు హర్షిస్తారని, రాయచోటి ఘట నను దృష్టి లో ఉంచు కుని ఇస్లామిక్ స్లీపర్ సెల్స్ ను శోధించి అరెస్టు చేయాలని బీజేపీ డిమాం డ్ చేస్తోంది - ఐసిస్, అలూమా ఒకే రకమైన భావజాలం కలిగి ఉన్న సంస్థల నుంచి వచ్చిన వ్యక్తులు వీరు వీరి వద్ద దాదాపు 50 ఐఈడీలు తయారు చేసే సామగ్రి స్వాధీనం చూసుకోవడం అంటే సాధారణ విషయం కాదు వీరికి స్థానికంగా వ్యక్తులు ఎంతోమంది సహకరించెంటనే సాధ్యపడుతుంది వీరి ఈ సహకరించిన వారికిని మరియు వీరు వల్ల ప్రేరేపిత పొందిన వారందరినీ లోతైన విచారణ జరిపించి వారందరినీ శిక్షించాలని భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు జరగకుండా బయట వ్యక్తులు ఎవరు వస్తున్నారు ప్రజలు కూడా గమనించాలని బిజెపి సూచి స్తుంది.ఈ కార్యక్రమం లో వెంకటప్ప, వెంకటరమణ, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో తొలి ఏకాదశి పండుగ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండలంలో తొలి ఏకాదశి పండుగను వివిధ దేవాలయాలలో ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రం లోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కొత్త మాచు వెంకటాచలపతి కుటుంబీకుల చే సీతారామలక్ష్మణులకు పరిమళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకంలు నిర్వహించారు పాతూరునత్తం గ్రామానికి చెందిన రేవన్న సిద్దేశ్వర స్వామి దేవస్థానం లో పూజలు అభిషేకలను నిర్వహించి అన్న ప్రసాదాలను స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ పెద్దలు నిర్వహించారు. ఈ గుడి పునర్నిర్మాణంలో భాగంగా అనేకమంది దాతలకు శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. ఇందులో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం నాయకులు జై కుమార్ మరియు ఆయన సతీమణి కృష్ణవేణి గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజె అనిల్, కురుబ సంగ నాయకులు ఆరేళ్ల జయప్ప మరియు నాగభూషణం,కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చిన ఉద్యోగస్తులు కుల పెద్దలు రాజకీయ నాయకులను ఈ సందర్భంగా శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి దేవాలయ నిర్వాహకులు నాయకులు గౌరప్ప గౌడు శివప్ప గౌడు, తెలుగుదేశం మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి తో పాటు తెలుగు యువత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర అ ధికార ప్రతినిధి. రెడ్డివారి గురవారెడ్డి అన్నారు. ఏర్పేడు మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఆయన స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో క లిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రాన్ని వైఎస్ జగన్మోహనరెడ్డి అప్పుల మయం చేశాడని ఆ లోటును పూడ్చడానికి చంద్రబాబునాయుడు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యంయాదవ్, శివశంకర్ రెడ్డి, వెంకటేస్, మాణ్యం, మునిబత్తెయ్య, దినేష్, దేశాచారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండో పట్టణ పరిధిలోని ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కార్యాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు శిరోమణి శర్మ వ్రతాన్ని జరిపించి వ్రత విశిష్టతను తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు అనిమెళ్ళ శివకుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ జనార్దన్ రెడ్డి ,రోహిణి దంపతులు ,సంఘ సభ్యులు పలువురు బ్రాహ్మణులు పాల్గొన్నారు.అన్నప్రసాదాలు స్వీకరించారు.

రామగిరి ఆలయాన్ని సందర్శించిన శ్రీసత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి

విశాలాంధ్ర-సత్యవేడు:సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం రామగిరి శ్రీవాలేశ్వరస్వామి ఆలయాన్ని కంచి కామకోటి పీఠాధిపతి ఉత్తరాధికారి శ్రీసత్యచంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు సందర్శించారు.ఆదివారం తొలి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని ఆలయానికి వేంచేసిన శ్రీకంచి కామకోటి పీఠాధిపతి స్వామి వారికి ఆలయ ఈఓ హేమచంద్రరావు, ప్రధాన అర్చకులు శంకరరాజ్ గురుక్కళ్ సాదర స్వాగతం పలికి సపర్యాలు చేశారు.ఈ సందర్భంగా శ్రీసత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు గర్భాలయాల్లోని శ్రీవాలీశ్వరస్వామి, శ్రీకాళ భైరవస్వామి,శ్రీమరగదాంబిగ అమ్మవారులతో పాటు ఆలయంలో కొలువై ఉన్న దేవత మూర్తులను దర్శించుకున్నారు.అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో కలియ తిరిగి పుష్కరిణీ లోని నంది తీర్థాన్ని సేవించారు.ఈ సందర్భంగా శ్రీసత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు మాట్లాడుతూ ప్రాచీనమైన ఈ ఆలయం గొప్ప విశిష్టతలు కలిగి ఉన్నాయన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఈ ఆలయ నిర్వహణ బాగుందని స్వామివారు కితాబిచ్చారు.ఈ నేపథ్యంలో పల్లవుల కాలంనాటి ఆలయ స్థల పురాణం,విశిష్టతలను ఆలయ అర్చకులు శంకరరాజ్ గురుక్కాల్ శ్రీకంచి కామకోటి పీఠాధిపతి శ్రీసత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారికి వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్ 30న శ్రీకంచి కామకోటి పీఠాధిపతి ఉత్తరాధికారిగా దీక్షను స్వీకరించి శ్రీసత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు అనతి కాలంలోనే రామగిరి ఆలయాన్ని సందర్శించడం ఆనందదాయకమని అర్చకులు,ఆలయ ఈఓ చెప్పారు.

సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ కృషి

ఎపిఎస్పిడిసిఎల్ సియండి కె.సంతోష రావు

విశాలాంధ్ర–తిరుపతి: సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ విశేష కృషి చేశారని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్ – మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. డిస్కమ్ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలంపాటు దేశ వ్యవహారాల్లో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఆయన కేంద్ర వ్యవసాయశాఖా మంత్రిగా కొనసాగిన సమయంలో దేశంలో ఆహార సమస్య పరిష్కారానికి అవిరళ కృషి చేశారన్నారు. అలాగే రక్షణ శాఖా మంత్రిగా వున్నపుడు బంగ్లాదేశ్ సమస్యను చాకచక్యంగా పరిష్కరించారని తెలిపారు. సంస్థ ఉద్యోగులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కే.గురవయ్య, పి.అయూబ్ ఖాన్, జనరల్ మేనేజర్ వై. వెంకటరాజు, జివిఎస్ఆర్ మూర్తి, టి.మధుసూధన్, పీఎం జైకేష్ యాదవ్, జి.అంజనప్ప, వెంకటసుబ్బయ్య, ప్రసాద్, ఎన్ కె నరసింహన్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజస్వామివారి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం ప్రారంభం

విశాలాంధ్ర–తిరుపతి: తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు జరుగనున్న జ్యేష్ఠాభి షేకం ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమ య్యాయి. ప్రతి ఆషాఢ మాసంలో తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారికి జ్యేష్ఠాభి షేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి కైంకర్యాలు శతకలశ స్నపనం, మహాశాంతి హెూమం చేపట్టారు. ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం స్వామి వారి కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కవచాధివాసం చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర–తిరుపతి కలెక్టరేట్: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక తిరుచానూరు శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిత్తూరు జిల్లా, బైరెడ్డిపల్లి కళాతరంగణి సంస్థ కళాబృందంచే నిర్వహిం చిన కార్యక్రమాలు మహాగణపతి మనసాస్మరామి పాటతో మొదలై శివ శివ శంభో శంకరా, మురిపాల వన్నెలరాధా, కడవెత్తుకొచ్చింది కన్నెపిల్ల, రేలారే రేలారే, మొక్కజొన్న తోటలో, రగకుల తీలకా రారా లాంటి పాటలకు కళాకారులు లహరి, భరత్, శృతి, రమ్య, భార్గవి తదితరులు చేసిన నృత్యాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి నృత్యకారులను అభినందిం చారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పర్యవేక్షించారు. అనంతరం సుధాకర్ కళాకారులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. శిల్పారామం ఏఈ రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

సిఐటియు- ఏఐటియుసి నేతలు పిలుపు

విశాలాంధ్ర–చిత్తూరు: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు ఉద్యోగ ఫెడరేషన్లు 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను చిత్తూరు జిల్లాలో జయప్రదం చేయాలని సిఐటియు ఎఐటియుసి నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం చిత్తూరు సిఐటియు కార్యాలయంలో సిఐటియు- ఏఐటియుసి ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి లేబర్ కోడ్స్ తీసుకురావడం దుర్మార్గమన్నారు.స్కీం వర్కర్లకు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులకు కూడా భద్రత పోతుందని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల కార్మికులు ప్రజలకు సంబంధించిన అంశాలపై జరగబోతుందని గతంలో 18 సమ్మెలు జరిగిన అ సమ్మెలకు ఈ సమ్మెకు ప్రాధాన్యత ఉందని కార్మికులు ప్రజలు ఈ సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేసే విధంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గల్లి నుండి ఢిల్లీ వరకు ఈ సమ్మెలో పాల్గొనాలని జిల్లాలో కూడా అన్ని కేంద్రాల్లోనూ ప్రదర్శనలు మానవహారాలు చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్రంలో ఉన్న కూటమి పార్టీలు మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. కార్మికులు ఉద్యోగుల పక్షాన ఉన్నామంటూ చెబుతున్న తెలుగుదేశం జనసేన వైఎస్ఆర్సిపి సమ్మెకు మద్దతు ఇచ్చి కార్మికుల అండగా నిలబడాలని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాపాడాలని లేనిపక్షంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగరాజు నాయకులు దాసరి చంద్ర రమాదేవి సిఐటియు నాయకులు బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

27 మంది జర్నలిస్ట్ పిల్లలకు ప్రతిభ పురస్కారాలు ప్రధానం

విశాలాంధ్ర–తిరుపతి: ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని ఎమ్మెల్సీ, రష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన జర్నలిస్టు పిల్లలకు ప్రతిభ పురస్కారాలను ఆదివారం అందజేశారు. మొత్తం 27 మంది విద్యార్థులకు నగదుతో కూడిన ఈ అవార్డులను ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య పట్ల ప్రతి ఒక్కరు ఇష్టాన్ని పెంచుకోవాలన్నారు. చిన్నతనం నుంచి లక్ష్యం పెట్టుకుని చదవాలని చెప్పారు. ఆ లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి ఉన్నత చదువులు వైపు అడుగులు వేయాలన్నారు. గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు మీ జీవితానికి రాచబాటలు వేసుకోవాలంటే చదివుతోనే సాధ్యమవుతుం దన్నారు. గడిచిన నాలుగేళ్లుగా జర్నలిస్ట్ పిల్లలకు ప్రతిభ అవార్డులను అందిం చడం సంతోషంగా ఉంది అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురళి, బాలచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టు పిల్లలను ప్రోత్సహించాలని, విద్యతో కలిగే ప్రయోజనాలను తెలియ చెప్పాలన్న సంకల్పంతోనే ఈ అవార్డుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలను అభినందించడం ద్వారా వారిలో మరింత ప్రేరణ తీసుకురావచ్చున్నారు. ఇలాంటి అవార్డులతో రేపటి తరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకుంటారన్నారు. చదువు వైపు మరింతగా ప్రేరేపించాలన్న ఉద్దేశంతోనే ఈ అవార్డులను కొనసాగిస్తున్నా మన్నారు. నగదు అవార్డులను ఇచ్చేందుకు ముందు కూర్చున డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంకి ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు నగదుతో పాటు జ్ఞాపకతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు లావణ్య కుమార్, జాయింట్ సెక్రటరీ జగదీష్, విజయ్ యాదవ్, ఈసీ మెంబర్లు చంద్రమోహన్, బాలయ్య, కో ఆప్షన్ సభ్యుడు పులుగోరు శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్టులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఊరూర బెల్ట్ షాపుల జోరు..!

- **మామూళ్ల మత్తులో నాగలాపురం ఎక్సైజ్ అధికారులు**
- **సత్యవేడు మండలంలో ఇదీ పరిస్థితి**

విశాలాంధ్ర–సత్యవేడు: ఎక్కడైన బెల్టు షాపులు ఉంటే తాటతీస్తాం. అనధికారికంగా మద్యం అమ్మకాలను అనుమతించే ప్రసక్తే లేదు.బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలిస్తాం అంటూ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ ప్రకటించిన తర్వాత స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెచ్చరించారు. అయితే ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన ఎక్సైజ్ అధికారులు తబ్బినంగా వ్యవహరించడంతో మద్యం బెల్ట్ షాపుల జోరు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుంది. నాగలాపురం ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని సత్యవేడు మండలం ఇందుకు తార్కానంగా నిలుస్తోంది. గత ఏడాది టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన మద్యం పాలసీని తీసుకొచ్చింది. అప్పటివరకు ప్రభుత్వ స్వాధీనంలో నడుస్తున్న మద్యం షాపులను రద్దుచేసి డ్రా పద్ధతిలో మద్యం షాపులను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించడం జరిగింది. ఈ నేపథ్యంలో మండలంలో 10 మద్యం షాపులు ప్రస్తుతం కొనసాగుతోంది.అయితే మండలంలో పోటాపోటీగా ఊరూర మద్యం బెల్ట్ షాపులు జోరు అందుకుంది. ఈ క్రమంలో మల్లవారి పాలెం తూర్పు పంచాయతీ చెందిన రామచంద్రాపురం గ్రామంలో బెల్ట్ షాపు నడుస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. పైగా ఇక్కడ గత అయిదారేండ్లుగా బెల్ట్ షాపు కొనసాగుతోంది. దీంతోపాటు బెల్ట్ షాపు నిర్వాహకుడు తమిళనాడు మద్యం సీసాలను విక్రయిస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. తమిళనాడుకు సరిహద్దున రామచంద్రపురం గ్రామం ఉండడం వల్ల తమిళనాడు మద్యం యదేచ్ఛగా తీసుకొచ్చి అధికమైన ధరలకు విక్రయిస్తున్నారు. అనాధికారికంగా బెల్ట్ షాపు కొనసాగుతున్నట్టు స్థానికుల నుంచి సంబంధిత ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదులు వెళ్తున్న పట్టించుకునే నాధులు కరువయ్యారు. ఇదే తరహాలో ఇరుగులంలో నాలుగైదు బెల్ట్ షాపులు, మలవారి పాలెంతూర్పు, అప్పయ్య పాలెం, కొల్లడం, రాజగోపాలపురం, చమర్థకండ్రిగ, పివిపురం, కన్నవరం, ఆంబాకం, బాలకృష్ణాపురం, దాసు కుప్పం, మధనంజేరి తదితర ప్రాంతాల్లో జోరుగా బెల్ట్ షాపులు కొనసాగుతోంది. అయితే మద్యం షాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులే సమీప ప్రాంతాల్లో నడుస్తున్న బెల్ట్ షాపులకు మద్యం సీసాలను పంపిణీ చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఊరూర అక్రమ బెల్ట్ షాప్ కొనసాగుతున్న దీన్ని నిర్మూలించడంలో సంబంధిత నాగలాపురం ఎక్సైజ్ అధికారులు విఫలమవుతున్నారు. బెల్ట్ షాపుల నిర్వాహకుల నుంచి నాగలాపురం ఎక్సైజ్ శాఖ అధికారులకు నెలసరి మామూళ్లు అందుతుండడం వల్ల వీటిపై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు మిన్నఅంటుతున్నాయి. పైగా కాసులకు కక్కుర్తి పడి సంబంధిత ఎక్సైజ్ అధికారులు బెల్టు షాపుల నిర్మూలించడంలో వెనుకడుగు వేస్తున్నారు. నెలసరి మామూళ్ల కారణంగా నాగలాపురం ఎక్సైజ్ సీఐగా పనిచేస్తున్న దశరధరామిరెడ్డి కేవలం కుర్చీకే పరిమితమై పోతున్నారే తప్ప ఏనాడు కూడా బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా దీనిపై జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా మండలంలో అనధికారిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను నిర్మూలించడానికి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.